## క్లుప్తంగా

### ఎంఈవో-2 గణేష్ బాధ్యతల స్వీకారం



క్రోసూరు: నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల రెండవ విద్యాధికారి ఎం.గణేష్ ను గురువారం ఎస్టీయు ఏపి మండల ప్రతినిధులు కలుసుకుని శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎంఈఓ జి.ఏసురత్నంను కూడా సత్కరించారు. ఈసందర్భంగా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ విదావిధానాలను స్వాగతిస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను ఎంఈఓల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాతులూరి రాఘవ, డి.వేంకటేశ్వర్లు, డి.కేశవరావు, పి.ఆంటోనీ, రవికాంత్‌రెడ్డి, కర్ర రవికుమార్, తదిదత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### డీలర్స్ వద్దే వరి విత్తనాలను కొనుగోలు చేయాలి

ఏఓ దేవదాసు



నకరికల్లు: విత్తన దుకాణాదారులు ఆథరైజర్డ్ డిస్ట్రిబ్యూటర్ వద్ద మాత్రమే వరి విత్తనాలను కొనుగోలు చేయాలని ఏఓ కె.దేవదాసు తెలిపారు. నకరికల్లులోని పలు విత్తన దుకాణాల్లో గురువారం తనిఖీలు నిర్వహించారు. విత్తన స్టాకు నిల్వలను, స్టాకు రిజిష్టర్‌ను, బిల్లు బుక్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వరి విత్తనాలు కొనుగోలు చేయు రైతులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉన్న డీలర్స్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. బిల్లులపై కొనుగోలుదారుని సంతకం, అమ్మినవారి సంతకం, పంట రకం, లాట్ నెంబరు తప్పనిసరిగా బిల్లుపై ఉండేలా సూచుకోవాలని రైతులకు సూచించారు. లైసెన్సు లేకుండా వరి విత్తనాలు అమ్మినట్‌లైతే అట్టి వారిపై చట్టరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బొల్లవరంలో ఫ్యామిలీ పిజీషియన్

బొల్లవరం(ముప్పాళ్ళ): మండలంలోని బొల్లవరం గ్రామంలో ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు జయకృష్ణ పాల్గొని 106 మందికి వైద్య సేవలందించారు. సాధారణ వైద్యపరీక్షలతో పాటుగా, బీపీ, షుగర్, రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందించారు. మంచానికే పరిమితమైన వారి ఇళ్లవద్దకు వెళ్లి మెరుగైన వైద్యసేవలందించారు. కార్యక్రమంలో డీఈఓ ఇమానియేల్, సీహెచ్‌ఓ కమల, ఎంపీహెచ్‌ఏ నాగమల్లేశ్వరరావు, ఎంపీహెచ్ఎస్ మస్తాన్‌రావు, ఏఎన్ఎమ్ అనురాధ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు జగనన్న సురక్షపై అవగాహన సదస్సు

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ' జగనన్న సురక్ష ' కార్యక్రమం పై నియోజకవర్గ స్థాయిలో అవగాహన సదస్సు ఈ నెల 23న సాయంత్రం 4 గంటలకు సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో జరుగుతుందని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు గురువారం తెలిపారు. ఈ సదస్సుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, జేసీయస్ మండల ఇన్‌చార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్ఆర్ సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, ముఖ్య నాయకులు, తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

### 108లో సుఖప్రసవం



ముప్పాళ్ళ: పండంటి బిడ్డకు 108 వాహనంలో సురక్షితంగా కాన్పు చేసి కుటుంబ సభ్యులకు అందించిన ఘటన గురువారం జరిగింది. పల్నాడు జిల్లా దుర్గిమండలం కంచరగుంట గ్రామానికి చెందిన మాదాసు దుర్గాభవానికి రెండవ కాన్పులో బాగంగా పురిటి నొప్పులు రావడంతో కాన్పు నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. తెల్లవారు జామున మెరుగైన వైద్యసేవలందించాలని అక్కడి వైద్య సిబ్బంది సూచించడంతో 108 వాహనానికి సమాచారం అందించారు. విధుల్లో అందుబాటులో ఉన్న ముప్పాళ్ళ అంబులెన్స్ సిబ్బంది ఏరియా వైద్యశాల నుంచి గుంటూరు వెళ్తుండగా మార్గ మధ్యలోనే నొప్పులు పెరగడంతో వాహన సిబ్బంది ఈఎమ్‌టీ చిన్నారావు, పైలట్ అనిల్ రాజులు వాహనంలోనే సుఖకాన్పు చేసి పండంటి పాపకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కల్లు మల్లీశ్వరి తదితరులు వాహన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం

ఎమ్మెల్యే శంకరరావు దంపతులు



అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు దుస్తులు, కుక్కర్లు, వంటసామగ్రి, నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు, ఆయన సతీమణి వసంతకుమారి

అచ్చంపేట: అగ్నిప్రమాదంలో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం.. సజీవదహనమైన చిన్నారి పల్లవి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటాం.. గాయాలపాలైన వారందరికి వైద్యం చేయిస్తాం.. అని స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని పెదపాలెం ఎస్సీ కాలనీలో ఈనెల 14న సంభవించిన అగ్నిప్రమాదంలో 14 పూరిగృహాలు కాలిపోగా, 14 నెలల చిన్నారి పల్లవి అగ్నికీలల్లో సజీవదహనమైన విషయం తెలిసిందే.. కాగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఆయన సతీమణి వసంతకుమారి గురువారం బాదిత కుటుంబాలను పరామర్శించారు. వారికి కల్పించిన పునరావాసాన్ని పర్యవేక్షించారు. మృతురాలు పల్లవి తల్లదండ్రులు వెంకట్రావు, అనిత దంపతులను ఓదార్చారు. బాదితులంతా ధరించేందుకు నూతన వస్త్రాలు, అన్నం వండుకునేందుకు వంటసామాగ్రి, విద్యుత్ పొయ్యి, కుక్కర్లు, టేబుల్ ఫ్యాన్లు, నిత్యావసర దినుసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదం జరిగిన సమయంలో తాను స్థానికంగా లేకపోవడం వల్ల రాలేకపోయానని, విషయం తెలుసుకుని జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దారు, రెవెన్యూ సిబ్బందిని పంపి ప్రభుత్వ పరంగా అందాల్సిన తక్షణ సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. తనవారిని పంపి వ్యక్తిగతంగా బాదితులకు సహాయం అందచేయడం జరిగిందన్నారు. ఇవేకాకుండా మరి కొన్ని సంచ్ఛందసేవా సంస్థలు వంటిసామాగ్రి, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం, స్నేహ హస్తాలు ఫాడేషన్‌వారు ఉండడానికి తాత్కాలిక సదుపాయలు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ సీపీ సోషల్ మీడియావారిచే మరికొంత సహాయం చేయించినట్లు చెప్పారు. విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రమాదంలో ఇళ్లుకోల్పోయిన ప్రతి కుటుంబానికి పక్కా గృహం కట్టిస్తానని హామీ ఇచ్చారు. చిన్నారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీ కృష్ణా నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ నెల్లూరి చంద్ర బాబు, సర్పంచ్ హరిబాబు, ఎంపీటీసీ, నెల్లూరి శివకుమారి, అచ్చంపేట సర్పంచ్ కంబాల వీర బాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు రామిశెట్టి చిన్న యల్లమందయ్య, ఉప సర్పంచ్ జాని, కమల్ సైదా, బీరువాలజాని తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కురిసిన భారీ వర్షం



పట్టణంలోని సుందరయ్య కాలనీలో వర్షపునీరు



ముప్పాళ్ళలో ప్రధాన రహదారిపై నుంచి ప్రవహిస్తున్న వర్షం నీరు

సత్తెనపల్లి: పట్టణంలో గురువారం సాయంత్రం భారీ వర్షం జోరుగా కురిసింది. ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో కాలువల్లో మురుగు మీరు పొంగిపోర్లింది. దీంతో పారిశుద్య సిబ్బంది అప్రమత్తం కావడంతో కొంత మేర ఇబ్బందులు తొలగాయి. ఇది ఇలా ఉంటే పట్టణంలోని 17, 19 వార్డుల్లోని శాలివాహన నగర్, సుందరయ్య కాలనీ లతోపాటు నాగన్నకుంట ఏరియాలో వర్షం నీరు పెద్ద ఎత్తున చేరింది. దీంతో ఆ ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం లోతట్టులో ఉండడంతో వర్షం నీరు కార్యాలయంలో లోపలికి చేరడంతో సిబ్బందికి విధుల నిర్వహణకు ఇబ్బంది తప్పలేదు. కార్యాలయం మొత్తం నీరు నిలిచి ఉండడంతో వివిధ ధ్రువీకరణ పత్రాలు, ఫైళ్ళు తదితర వాటిని తడవకుండా ఎత్తు ప్రదేశంలో నిలిపారు. విధుల నిర్వహణకు తీవ్ర సౌకర్యానికి అధికారుల గురయ్యారు.

**వర్షంతో రోడ్లన్నీ జలమయం**

ముప్పాళ్ళ: ఆకాశం మేఘావృతంతో పాటుగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయ్యాయి. ఉదయం నుంచి ఎండవేడిమి, ఉక్కపోతతో అల్లాడుతున్న మండల వాసులకు వర్షం తో కొంత ఉపశమనం లభించినట్లయింది. దీంతో పాటుగా ఈదురుగాలులు కూడా తోడవడంతో రహదారి వెంబడి చెట్లు నేలకొరిగాయి. రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేవు. మండల కేంద్రమైన ము ప్పాళ్ళ లోని ప్రధాన రహదారి వెంబడి ము రుగు కాల్వలు లేక పోవడంతో వర్షం నీరంతా రోడ్లపైనే ప్రవహించి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. గ్రామాల్లోని అంతర్గత రో డ్లు జలమయమయ్యాయి. వర్షం రాకతో రైతు లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పచ్చిరొట్ట పంటలు సాగు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే విత్తనాలు కొనుగోలు చేశారు.

# గారపాడులో జగనన్న ఆణిముత్యాలు



జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో విద్యార్థులను అభినందిస్తున్న నేతలు

పెదకూరపాడు: ప్రపంచస్థాయిలో ప్రతి తెలుగు విద్యార్థి ఎదిగేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యకు అత్యంత ప్రాధన్యత ఇస్తున్నారని జెడ్పీటీసీ కంకణాల స్వర్ణ శివాజి అన్నారు. మండలంలోని గారపాడు గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో పదో తరగతితో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగద , ప్రశంసాపత్రం అందించారు. మొదటి స్థానంలో నిలిచిన నూర్ భాష సాధ్వికకు రూ.3వేలు. స్వర్ణ పతకం, ద్వితీయ స్థానంలో నిలిచిన మూర్తి అశోక్ కు రూ.2వేలు, రజిత పతకం, మూడవ స్థానంలో నిలిచిన లిఖితకు రూ.వెయ్యి, కాంస్య పతకం, ప్రశంసా పత్రాలు అందించారు. విద్యాశాఖలో విప్లవత్మక మార్పులు తెచ్చి నవశకంకు నాది పలికిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞాతలు తెలిపారు. కార్యక్రమంలో పేరేంట్స్ కమిటీ చైతర్మన్ కొండమీద వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గణేష్ మాధవరావు, మాజీ ఎంపీటీసీ గోలి యలమంద, హెచ్ఎం,శివ నాగేశ్వరరావులు విద్యార్థులను అభినందించారు. గ్రామానికి చెందిన కంకణాల చంద్రయ్య సహకరంతో 200 మంది విద్యార్థులు భోజన స్టీల్ ప్లేట్లు అందించారు.

# గాలివానకు నేలమట్టం అయిన గొర్రెల రేకుల షెడ్డు



నేలమట్టమైన గొర్రెల రేకుల షెడ్డు

అచ్చంపేట: మండలంలోని మాదిపాడు, గింజుపల్లి, చల్లగరిక గ్రామాల్లో భీకర గాలులతో కూడిన వర్షానికి గొర్రెలకు నిర్మించిన రేకులషెడ్డు నెలమట్టమైన ఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మాదిపాడుకు సమీపంలోని సత్తెమ్మగుడికి వెళ్లే అడ్డరోడ్డు ఆర్చి వద్ద నల్లమేకల మల్లయ్య అనే గొర్రెల కాపరి ఒక సిమెంట్ రేకులషెడ్డు నిర్మించుకుని, పగలు గొర్రెలను అడవిలో మేపుకుని రాత్రి సమయానికి షెడ్డుకు తీసుకువస్తూ జీవనం కొనసాగిస్తుంటాడు. అనుకోకుండా మధ్యాహ్నం 3గంటల సమయంలో భీకర గాలులు, ఉరుపులు, మెరుపులతో కూడిన వర్షానికి రేకులషెడ్డు మొత్తం నేలమట్టమయింది. అందులోని గొర్రెలకు సంబంధించిన వస్తువుల మొత్తం అణికిపోయాయి. వీటి విలువ సుమారు రూ.2లక్షలకు పైగా ఉంటుందని, గొర్రెల పెంపకమే తన జీవనాధారమని మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. షెడ్డు నేలమట్టం కావడంతో గొర్రెలు ఉండేందుకు ఆసరా లేకుండా పోయిందన్నారు. తిరిగి నిర్మించుకునే ఆర్థిక స్తోమతకూడా లేదని వాపోయాడు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, తిరిగి షెడ్డు నిర్మించుకునేందుకు సహకారం అందించాలని కోరారు.

# 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

క్రోసూరు: క్రోసూరు ఏపి మోడల్‌స్కూల్‌లో ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం. మేరీ సుజన్ తెలిపారు. గురువారం ఆమె వివరిస్తూ 2023 -24 విద్యాసంవత్సరానికి పాఠశాలలో ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగుతుల్లో మిగిలిన సీట్లు భర్తీ చేసేందుకు ఈనెల 27 న ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్ష పెట్టనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గత సంవత్సరం చదివిన సిలబస్ నుంచి తెలుగు, ఇంగ్లీషు, లెక్కలు, సైన్సు, సోషల్ సబ్‌జెక్టులలో ఒక్కో సబ్‌జెక్ట్‌లో 10 మార్కులు, మొత్తం 50 మార్కులు రావాలన్నారు. ఈనెల 23 నుంచి 26 వరకు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మాత్రమే ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ రిజర్వేషన్లకు లోబడి మెరిట్ మార్కులు కలుపుకుని సీటు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి వేదిక జగనన్న సురక్ష

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



అధికారులు, ప్రజా ప్రతినిధులకు సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అందని వారి సమస్యలను పరిష్కారానికి సరైన వేదికగా జగనన్న సురక్ష కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గురువారం నియోజకవర్గంలోని మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులకు జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ఈ నెల 23న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. 24 నుంచి ప్రజా ప్రతినిధులు, సచివాలయాల కన్వీనర్లు, పార్టీ కన్వీనర్లు ప్రతి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సుల్లోనే గ్రామ స్థాయిలో అర్హులు నుంచి పథకాలు అందడంలో ఇబ్బందులను తెలుసుకోవాలని సూచించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు సరైన ధృవీకరణ పత్రాలు లేనివారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రూ.5.30 కోట్ల పౌరులకు అన్ని పౌరసేవలు అందుతున్నాయా అన్నది తెలుసుకుంటామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1.6 కోట్ల కుటుంబాలను అధికారులు, వలంటీర్లు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ కన్వీనర్లు కలిసి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వివరించి, దాని ద్వారా పథకాల అమలులో ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేయాలని సూచించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో అందుకున్న ఫిర్యాదులను ఆగస్టు 1వ తేదీ నుంచి పరిష్కరిస్తారన్నారు. తాను కూడా ప్రతి రోజూ 5 మండలాల్లో జగనన్న సురక్ష అంవగాహన సదస్సులో పాల్గొంటానని తెలిపారు.

# నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్



వసతి గృహన్ని సందర్శించి సూచనలు చేస్తున్న రవీందర్ రత్నాకర్

సత్తెనపల్లి: వసతి గృహాల్లో వెలుపల, లోపల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పల్నాడు జిల్లా మలేరియా అధికారి కే రవీందర్ రత్నాకర్ చెప్పారు. మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆధీనంలో గల ఎనిమిది వసతి గృహాల్లో మలాథియన్ పౌడర్‌తో ఇండోర్ రేసిడ్యూల్ స్ప్రేయింగ్ గురువారం చేయించారు. ఈ సందర్భంగా బీసీ సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహాన్ని ఆయన సందర్శించి ఇండోర్ రేసిడ్యూల్ స్ప్రేయింగ్ జరిగిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో కిటికీలకు మెష్‌డోర్లు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వసతి గృహాల్లోని పిల్లలకు జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో గాని, ప్రభుత్వ వైద్యశాల నందు గాని రక్త పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స తీసుకోవాలన్నారు. వసతి గృహ పర్యవేక్షణ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు బీ రోశయ్య, వై రాజేష్ పాల్, హెల్త్ అసిస్టెంట్లు ఎంపీ కిరణ్‌బాబు, ఎస్ఎం హుస్సేన్, షేక్ షరీఫ్, వసతి గృహ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కాపు కులానికి కీర్తిని తెచ్చిన వ్యక్తి వంగవీటి

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



అంబటి రాంబాబు

సత్తెనపల్లి: కాపు కులానికి కీర్తిని తెచ్చిన వ్యక్తి కీర్తి శేషులు, స్వర్గీయ మాజీ శాసన సభ్యుడు వంగ వీటి మోహన రంగారావు అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే, వంగవీటి మోహన్ రంగా విగ్రహా నిర్మాణ కమిటీ చైర్మన్ అంబటి రాంబాబు అన్నారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని లక్కరాజుగార్ల పాడు బస్టాప్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వంగ వీటి మోహన్‌రంగా కాంస్య విగ్రహన్ని ఆయన జన్మ దినమైన జూలై 4న ఆవిష్కరించేందుకు ముహుర్తం నిర్ణయించడమైందన్నారు. వంగవీటి మోహన్‌రంగా కాంస్య విగ్రహాన్ని సత్తెనపల్లి పట్టణంలోని ప్రముఖ కూడలిలో ఏర్పాటు చేయాలన్న సత్తెనపల్లి నియోజక వర్గ కాపు సోదరుల కలను నిజం చేయాలని లక్కరాజుగార్లపాడు బస్టాండ్ సెంటర్‌లో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి దాని ఆవిష్క రణకు సిద్ధం చేశామన్నారు. పేద, బడుగు వర్గాల కోసం పాటు పడిన వ్యక్తి, కాపుల ఐక్యతకు పునాది వేసిన వ్యక్తి, కాపులకు ఆరాధ్య దైవంలా నిలిచిన వ్యక్తి, తెలుగు దేశం ప్రభుత్వం చేతిలో అత్యంత కిరాతకంగా హత్య కావింపబడి కోటి మంది కాపుల గుండెల్లో బాధను మిగిల్చి వెళ్లిపోయిన వ్యక్తి వంగ వీటి మోహన రంగారావు అన్నారు. ఆయన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, అభి మానులు, కాపు సోదర, సోదరీమణులు వేల సంఖ్యలో హాజరై ఆయన పట్ల తమకు ఉన్న ప్రేమను, అభిమానాన్ని, గౌరవాన్ని చాటాలని కోరారు.

# వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

సత్తెనపల్లి: పట్టణంలో ఖాళీగా ఉన్న ఆరు వార్డు వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి గురువారం తెలిపారు. పట్టణంలోని కంబాల భావి ఎరియాలో ఒకటి, కొత్తపేట ఏరియాలో రెండు, వెంగళ రెడ్డి నగర్ ఏరియాలో మూడు వెరసి ఆరు వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్టులకు ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలని, 26న దరఖాస్తుల పరిశీలన, 27న సెలక్షన్ కమిటీ వారిచే మౌఖిక పరీక్ష, 28న వలంటీర్లు ఎంపిక వివరాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. 29న శిక్షణ తరగతుల నిర్వహించి, ఈ నెల 30 నుంచి వలంటీర్లు విధులకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ, 10వ తరగతి సర్టిఫికెట్ లోని పుట్టిన తేదీ ఒకటై ఉండాలన్నారు. వార్డు వలంటీర్లుగా దరఖాస్తు చేసుకునేవారు సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలో నివసించు వారై ఉండాలన్నారు. 2023 జూన్ 27 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారై, 35 సంవత్సరాలు దాటని వారై ఉండాలన్నారు. పురపాలక సంఘాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి ఆర్ఓఆర్ ప్రకారం నియామకం జరుగుతుందన్నారు. మహిళలకు దాదాపు 50 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. క్రమశిక్షణతో మెలు గుతూ నిజాయితీగా సేవ చేయదలసిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుతో పాటు ఆధార్ నంబర్, విద్యార్హతల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీ కరణ పత్రం, తదితర ధ్రువీకరణ పత్రాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.

# పశుబీమా పథకాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి

క్రోసూరు: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన పశుబీమా పథకాన్ని మండలంలోని పశుపోషలకులందరూ సద్వినియోగపరుచుకుని ప్రభుత్వం నుంచి బీమా ప్రయోజనాలు పొందాలని మండల పశువైద్యులు డాక్టర్ మల్లయ్య గురువారం తెలిపారు. ఆయన వివరిస్తూ రాష్ట్రంలో పాడి రైతులు ,గొర్రెలు, మేకలు ,పందులు, పెంపకందార్లకోసం ఊరట కలిగిస్తూ నూతనంగా పశుబీమా పథకం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఈ పథకంలో లబ్ధిదారుని వాటా ఎస్సీ, ఎస్టీ, బీపీఎల్ వారికి 20 శాతం వాటా, ఏపీఎల్ రైతులకు 50 శాతం వాటా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకంలో గరిష్టంగా ఒక కుటుంబం ఐదు గేదెలు, 50 గొర్రెలు, మేకలు, పందులు పశుబీమా చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆవు ,గేదెలకు బీమా మొత్తం రూ.30 వేలు పథకానికి ఎస్సీ, ఎస్టీ, బీపీఎల్ కుటుంబాలు రూ.384 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే ఏపీఎల్ కుటుంబాలు రూ.960 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రూ.15 వేల బీమాకు ఎస్సీ,ఎస్టీ ,బీపీఎల్ వారు రూ.192 , ఏపీఎల్ కుటుంబాలు రూ.480 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈపథకం, మూడు సంవత్సరాల వ్యవధి ఉంటుందన్నారు. అదేవిధంగా గొర్రెలు, మేకలకు బీమా రూ.6వేలు , ఎస్సీ, ఎస్టీ, బీపీఎల్ కుటుంబాలు ఏడాది వ్యవధికి రూ.36, ఏపీఎల్ కుటుంబాలు రూ. 90 చెల్లించాలన్నారు. అదేవిధంగా రెండు సంవత్సరాల వ్యవధికి రూ.54, రూ.135 చెల్లించాలి, మూడు సంవత్సరాల వ్యవధికి రూ.రూ.75 రూ.187 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు మీ దగ్గర్లోని రైతు భరోసాకేంద్రం గానీ, మండల పశువైద్యులను గానీ సంప్రదించవచ్చునన్నారు.

# టీడీపీ నేతలు కులాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు

వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు బత్తుల జయమ్మ



టీడీపీ కార్యకర్త దాడిలో గాయపడిన దేవళ్ల పరమేష్

పెదకూరపాడు: భార్య, భర్తల గొడవలో టీడీపీ వారు దూరి మా వారిపై దాడి చేసి రక్తం వచ్చేలా కొట్టి , వృద్ధురాలిపై కారం చల్లి దాడి చేస్తే కేసు నమోదు చేయకూడదా అని..? వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు బత్తుల జయమ్మ టీడీపీ నేతలను ప్రశ్నించారు. ఇటీవల కాలంలో భార్య , భర్త మధ్య జరిగిన గొవడలో టీడీపీకి చెందిన వారు దూరి వైఎస్సార్ సీపీకి చెందిన దేవళ్ల పరమేష్‌ను, ఆయన తల్లి నరసమ్మను రక్తం వచేలా దాడి చేసి కారం చల్లిమరీ కొట్టారు. ఈ క్రమంలో పోలీసులు నిందుతులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. టీడీపీ ఎస్సీసెల్ నాయకులు జయమ్మ దౌర్జనం చేస్తోందని విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి విమర్శించడంతో వారి ఆరోపణలను బత్తుల జయమ్మ గురువారం విలేకర్ల సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ మా అమ్మ ఎస్సీ ,ఎస్టీ, బీసీ వర్గాలు ఓట్లు వేస్తేనే బుస్సాపురం గ్రామంలో సర్పంచ్‌గా గెలిపొందినట్లు గుర్తుచేశారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో ముస్సాపురం గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే చూసి ఓర్వలేక విమర్శలు చేయడం తగదన్నారు. టీడీపీ నేతలు కొందరు కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో ఎంపీటీసీగా ఉన్న బ్రహ్మం అక్రమంగా పొలాలు ఆక్రమించుకున్నారని విమర్శించారు. దాడి చేసిన వారిని అరెస్టు చేస్తే తప్పా అని ప్రశ్నించారు. గ్రా మానికి సంబంధం లేని వ్యక్తులు తనపై విమర్శలు చేయడం ఏంటి అని ప్రశ్నించారు. అన్నదమ్ములుగా ఉన్న బీసీ, ఎస్సీ వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందేందుకు కొందరు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఇలాంటి ప్రయత్నాలు తిప్పికొట్టేందుకు ఎస్సీ, బీసీ వర్గాల నేతలు సిద్ధంగా ఉన్నారన్నారు. దాడిలో గాయపడ్డిన పరమేష్, నరసమ్మల రక్తగాయాలను మిడియా ముందు ఉంచారు.

# నవోదయ పాఠశాలకు ఇరువురు విద్యార్థులు ఎంపిక



నవోదయ పాఠశాలకు ఎంపికైె విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ-1, ఎంఈవో-2, ఉపాధ్యాయులు

రాజుపాలెం: మండల కేంద్రంలోని నవోదయ పాఠశాల(ప్రభుత్వ గుర్తింపు)లకు చెందిన ఇరువురు విద్యార్థులు జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు ఎంఈఓ-1 బి. మల్లిఖార్జునశర్మ గురువారం తెలిపారు. మాదాసు మహిధర్, బాణావతు బాలాజీనాయక్‌లు మద్దిరాలలోని జవహర్ నవోదయ పాఠశాలలో ఆరవ తరగతి చేరుతారు. ఇరువురు విద్యార్థులను ఎంఈఓ-1,ఏఈఓ-2 కేవిఎల్ నరసింహారావులు అభినందించారు. బాగా చదివి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తేవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రత్తిరామారావు, ఉపాధ్యాయులు తేలుకుట్ల చంద్రమౌళి, షేక్ అబ్దుల్ సత్తార్‌లు ఉన్నారు.